# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట




## చింతలగట్టు ‘వట్టివాగు’ జాతరకు సర్వం సిద్ధం




వివరాలు మెయిన్‌లో...


## అగ్రంపహాడ్‌లో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** సమ్మక్క–సారక్క జాతర సందర్భంగా అగ్రంపహాడ్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ఆపద సమయంలో రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడటమే కాకుండా, ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ రెడ్ క్రాస్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. రెడ్ క్రాస్ సంస్థకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రక్తదానంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలోనే ఉత్తమ రెడ్ క్రాస్‌గా హనుమకొండను నిలిపిన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ మాట్లాడుతూ, తమ పాలకవర్గ సహకారంతో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే సమ్మక్క–సారక్క జాతర సందర్భంగా అగ్రంపహాడ్ లో ప్రతి సారి ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేస్తూ, ఐదు రోజుల పాటు భక్తులు, ప్రజలకు వైద్యుల ద్వారా పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.అనంతరం హనుమకొండ రెడ్ క్రాస్ సౌజన్యంతో ఎస్ జేపి ఫౌండేషన్ సహకారంతో హెల్మెట్లు, అలాగే వరల్డ్ ఎన్విరాన్మెంట్ ఆర్గనైజేషన్ ద్వారా జూట్ బ్యాగ్స్‌ను పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, బిళ్ల రమణారెడ్డి, ఆర్‌డీఓ కె. నారాయణ, దేవస్థాన ఈఓ నాగేశ్వర్ రావు, ఆత్మకూర్ సీఐ సంతోష్, అగ్రంపహాడ్ జాతర చైర్మన్ వంచ రంగా రెడ్డి, ఏఎంసీ సుధాకర్ రెడ్డి, అగ్రంపహాడ్ సర్పంచ్ గంగుల మహేందర్, అక్కంపేట సర్పంచ్ ముద్దం సాంబయ్య, రెడ్ క్రాస్ వైద్యులు డాక్టర్ జె. కిష న్ రావు, అధికారులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో ఆర్‌ఓల విధులు కీలకం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఆర్‌ఓల విధులు అత్యంత కీలకమైనవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో ఆర్‌ఓలకు, ఏఆర్‌ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు. నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ ప్రక్రియ, పోలింగ్ నిర్వహణ, పోలింగ్ ముగిసే వరకు అన్ని దశల్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఎప్పటి కప్పుడు రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చే మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని ఆయన స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, ఆర్‌ఓలు, ఏ ఆర్‌ఓలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో పకడ్బందీగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

### ఇసి కమిషన్ నియమావళి ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని కలెక్టర్ హైమావతి ఆదేశం



**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్. దుబ్బాక. హుస్నాబాద్. చేర్యాల మున్సిపాల్టీలో జరిగే ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హైమావతి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహించే రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు అందరి సహకారంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలిపారు.స్టేట్ ఎన్నికల కమిషన్ నియామళీ ప్రకారం నామినేషన్ పోలింగ్, బూత్ అరెంట్ మెంట్స్ , కౌంటింగ్ ప్రక్రియ గురించి మాస్టర్ ట్రైనర్ అందించే శిక్షణ క్లుప్తంగా నేర్చుకోవాలని రిటర్నింగ్ అధికారులకు తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన అందించిన ఎలక్షన్ కరదీపిక లోని మార్గదర్శకాల ప్రకారమే ప్రక్రియ జరుపాలని సూచించారు. ప్రతి ఆర్‌ఓ ఎలక్షన్ కరదీపికను ఒక భగవద్గీతగా భావించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు ఎలక్ట్రోరల్ రోల్ అతి ముఖ్యమైందని తెలిపారు. మంచిశిక్షణ పొందిన మున్సిపల్ ఎన్నికలు ఏలాంటి ఇబ్బంది లేకుండ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ఒక నిబద్ధతతో పనిచేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో హుస్నాబాద్. దుబ్బాక. మున్సిపల్ కమిషనర్లు మల్లికార్జున్. రమేశ్. మాస్టర్ ట్రైనర్ అయోధ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మధ్యాహ్న భోజనప్రక్రియను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వేములవాడ కమాన్ వద్ద గల ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు సరిపోయేంత అన్నం,కూర, సాంబారు పెట్టాలని వంట సిబ్బందిని ఆదేశించారు. కూరగాయాలు దొరకటం లేదని ఇ తరత్రా కారణాలతో మెనులో పాటించకుండ ఇష్టానుసారంగా పెడితే వంట సిబ్బందిని మార్చాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. అలాగే మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బిసి బాలుర గురుకులపాఠశాల, జూనియర్ కళాశాలను జి ల్లా కలెక్టర్ మంగళవారం అకస్మీకంగా తనిఖీ చేశారు. వంటగదులు. డైనింగ్ మురికిగా ఉన్నందున సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం డిటర్జెంట్‌తో క్లీనింగ్ చేసాకనే వంటచేయాలని, డైనింగ్ హాల్‌లోనే విద్యార్థులకు భోజనం పెట్టాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. మరోక గంటలో మళ్లీ వస్తానన మొత్తం శుభ్రం చేయాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. మెనుప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని సూచించారు. మ రోకసారి తనిఖీ వచ్చినప్పుడు అపరిశుభ్రంగా ఉంటే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇళ్ల ముసుగులో ఇసుక దందా

### పోచన్నపేట వాగులో మాఫియా అరాచకం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రభుత్వ పథకాల పేరు చెప్పి కొందరు ఇసుక దళారులు అక్రమ సంపాదనకు తెరలేపారు. మండలంలోని పోచన్నపేట గ్రామ పెద్ద వాగులో ఇసుక మాఫియా నిబంధనలకు విరుద్ధంగా రేయింబవళ్లు తవ్వకాలు జరుపుతోంది. ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ పనుల అనుమతుల మాటున ఇసుకను కమర్షియల్ అవసరాలకు మళ్లిస్తూ లక్షలాది రూపాయలు గడిస్తున్న వైనంపై స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తిరుగుబాటు చేశారు. మంగళవారం ఉదయం 8 గంటలకే సుమారు 25 ట్రాక్టర్లు వాగులోకి రాగా, అందులో కేవలం నాలుగు ట్రాక్టర్లకు మాత్రమే అనుమతులు ఉండడం గమనార్హం. రెవెన్యూ కూపన్లు లేకపోయినా యథేచ్ఛగా రవాణా సాగుతోంది. విచ్చలవిడి తవ్వకాల వల్ల భూగర్భజలాలు అడుగంటి తమ బోరుబావులు ఎండిపోతున్నాయని, భూములు కోతకు గురవుతున్నాయని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. రూ.3.30 కోట్లతో ప్రభుత్వం నిర్మించిన చెక్ డ్యామ్ కిందనే పెద్ద పెద్ద గోతులు తవ్వి ఇసుకను తరలిస్తుండడంపై గ్రామస్థులు మండిపడుతున్నారు. రైతులు ట్రాక్టర్లను అడ్డుకోవడంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. రైతుల భూముల వద్ద కాకుండా కేవలం ప్రభుత్వ పోరంబోకు స్థలాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇసుక తోడుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. రైతుల పట్టా భూముల వద్ద గానీ, చెక్ డ్యామ్‌ల సమీపంలో గానీ ఇసుక తోడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదు చేస్తే వెంటనే ట్రాక్టర్లను సీజ్ చేశామని బచ్చన్నపేట ఎస్‌ఐ ఎస్‌కే హమీద్ తెలిపారు. వారి వెంట రెవెన్యూ అధికారులు ఏఆర్‌ఐ మునివర్, గ్రామ రెవెన్యూ అధికారి పోశయ్య, రైతులు, ఇసుక వ్యాపారులు, డ్రైవర్లు, పలువురు గ్రామస్థులున్నారు.

## ఉత్తమ తహసీల్దార్‌గా నాగరాజు..



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:**హనుమకొండ జిల్లా నడికూడ మండలంలో గత తహసిల్దార్గా గుండాల నాగరాజు విధులు నిర్వర్తించి,మండల ప్రజల,రైతుల మన్ననలు పొందిన స్నేహశీలి,మృదుస్వభావి ఇక్కడి నుండి బదిలీ అయి హనుమకొండ కలెక్టరేట్ ఆఫీసులో తహసిల్దార్ గా సేవలు చేస్తూ,గణతంత్ర దినోత్సవ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ చేతుల మీదుగా గుండాల నాగరాజు ఉత్తమ తహసిల్దార్ అవార్డు (ప్రశంస పత్రం)అందుకున్నారు.వీరిని పలువురు అభినందించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దార్

### నాగ భవానిని సన్మానించిన కత్తిస్వామి

**ప్రజాపక్షం/గూడూరు;** అవార్డు అందుకున్న గూడూరు తాహసిల్దార్ నాగ భవానిని దళిత జాంబవ సోసైటి వెల్ఫేర్ వ్యవస్థాపకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దళిత జాంబవ సోసైటి వెల్ఫేర్ అధ్యక్షుడు కత్తిస్వామి ఘనంగా సన్మానించారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో తాహసిల్దార్ నాగ భవాని ఓటర్ నమేదు సవరణలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను ఉత్తమ ఏఈఆర్ఓగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతులమీదుగా అవార్డు అందుకున్న విషయం తెలిసిందే ఈవిషయం తెలుసుకున్న కత్తిస్వామి శాలుతో ఘనంగా సత్కరించి ప్రజాసేవలో మరింత నిబద్ధతతో కొనసాగించాలని అభినందించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కందికట్ల బిక్షపతి జన్ను సారయ్య బోడ వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో పెరకలకుంట గ్రామంలో నిరుపేద కుటుంబంకు చెందిన మడకం నరెందర్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కుంజా సూర్య ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బాడిశ ఆదినారాయణ మృతుని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసారు. ఇలాంటి సంధర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చి దశదిన కర్మలకు 50 కేజీ ల బియ్యం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యూత్ నాయకులు మహిళలు పాల్గొన్నారు..

## పోచారంలో పూలే విగ్రహ స్థాపన ఏర్పాట్లు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**మేడ్చల్ జిల్లా పోచారం సెంటర్‌లో పూలే విగ్రహ స్థాపన కోసం బహుజన నేతలు కదిలారు. డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ 50 పూలే విగ్రహాల స్థాపక సంకల్ప దీక్షలో భాగంగా ఆయన నా పోచారం బహుజన నేతలకు పూలే విగ్రహాన్ని కుమార్ మాట్లాడుతూ ఇక అన్ని పోరాటాలు అయిపోయాయి మిగిలింది బిసి రాజ్యాధికార పోరాటమేనన్నారు. మన మహనీయకుల గురించి మనం తెలుసుకోకపోతే భవిష్యత్తు తరాలు మరింత అంధకారంలోకి వెళ్తాయన్నారు. ఈ దేశ అత్యధికుల మహాత్ముడు మహాత్మ జ్యోతిభాపూలే విగ్రహ ప్రతిష్ట వలన ఆయన ఆశయాలు భవిష్యత్ తరాలకు తెలిసే అవకాశం ఉందన్నారు. స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతత్వం విద్యా అనే నాలుగు అంశాలపైన తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు పూలే అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శేఖర్ ముదిరాజ్, అన్నోజీ గూడ గౌడ సంఘం అధ్యక్షులు భాస్కర్ గౌడ్, ప్రముఖ విద్యావేత్త చింతం గిరి వర్మ, బిఆర్ఎస్ యువ నాయకులు శేఖర్, ఏబివిపి పూర్వ విద్యార్థి నాయకులు శ్రీకాంత్ గౌడ్, బిసి ప్రముఖ విక్రమ్ గౌడ్ పోచారం డివిజన్ అధ్యక్షులు సురేష్ నాయక్, మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్ ఉపాధ్యక్షులు వరికుప్పల గిరి ప్రధాన కార్యదర్శిలు కోన మల్లేష్, రేతి వెంకటేష్, కార్యదర్శి రవిశంకర్, వంశీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

### రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్



**ప్రజాపక్షం/ములుగు:**క్రీడల్లో గెలుపోటములు సహజమని రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బండారుపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు బహుమతులను ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ హాజరై క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల గౌరవాన్ని పెంపొందించాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని అన్నారు. సమాజంలో చదువు అన్నిటికి మూలమని, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. అనంతరం బాదం ప్రవీణ్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు బాదం ప్రవీణ్‌ను శాలువాలతో సత్కరించారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపును ఉపసంహరించుకోవాలి

### సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :**సంగారెడ్డి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాని కోరారు. పటాన్‌చెరు , మండలం కర్దనూర్ గ్రామానికి తరలించాలన్న ప్రతిపాదనను ఆపాలంటూ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ ,స్టాంప్స్ ,హౌసింగ్ ,ఐటీ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యే చింతప్రభాకర్ లేఖ వ్రాసారు. సంగారెడ్డి జిల్లా కేంద్రం కావడంతో అన్ని జిల్లా స్థాయి కార్యాలయాలు, ఇక్కడే కొనసాగాలని పరిపాలన నిబంధనలు స్పష్టంగా పేర్కొంటున్నాయని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. సబ్ రిజిస్టార్ కార్యాలయం సంగారెడిడ్డలో ఉండటం వల్ల ప్రజలకు సులభంగా అందుబాటులో ఉందని ,దీనిని మారిస్తే వృద్దులు, మహిలలు ,రైతులు , దినసరి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యాలయం తరలింపులో ప్రయాణ దూరం పెరిగి, అదనపు ఖర్చులు ,సమయం, నష్టం ,జరిగే ప్రమాదం , ఉందన్నారు. ప్రజా భిప్రాయం తెలుసుకోకుండా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రజల ప్రమాదం ఉందన్నారు.అందువల్ల ప్రజా ప్రయోజనాల దృష్ట్య సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంగారెడ్డి, నుంచే కొనసాగించేలా నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని మంత్రికి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ లేఖ ప్రతిని సంగారెడ్డి, జిల్లా కలెక్టర్ కు కూడా పంపించడం జరిగిందని ఆయన వివరించారు.

## క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు టోర్నమెంట్ల దోహదం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు దోహదపడతాయని టోఫీని ముఖ్య అతిథులు గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ గోక రామస్వామి, ఫౌండర్ చైర్మన్ గోక వినోద్ బాబు, బోర్డు మెంబర్ గోక స్వప్న, లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, సచిన్ క్రికెట్ క్లబ్ ప్రతినిధి ఠాకూర్ రవీందర్ సింగ్, శ్రీధర్ రెడ్డి, బీరం భరత్ రెడ్డి, నాలం విజయ్ కుమార్‌లు అన్నారు. సంక్రాంతి వేడుకలకు శోభనిచ్చిన గోక లీలావతి మెమోరియల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సంక్రాంతి పండుగ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ క్రీడాభిమానులకు కనువిందు చేసింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో వరంగల్ అంజలి కిడ్నీ కేర్ జట్టు, కొమ్మాల జట్లు పోటీపడగా, డాక్టర్ సముద్రాల నరేష్ కెప్టెన్‌గా ఉన్న వరంగల్ అంజలి కిడ్నీ కేర్ జట్టు అద్భుత విజయం సాధించి విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ.50,016లు నగదు బహుమతి, ట్రోఫీని, రన్నరప్‌గా నిలిచిన కొమ్మాల జట్టుకు రూ.25,016/ నగదు బహుమతులు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయి. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, స్నేహభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యాకూబ్, మల్లికార్జున్, బాలు నాయక్, ఆర్గనైజర్స్ శివ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల రాతి శిల్పాలు అద్భుతం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**కాకతీయుల నాటి అద్భుత నల్లరాతి శిల్పాలు అద్భుతమని వివిధ దేశాల నుండి విచ్చేసిన 25 మంది పర్యాటకులు కోటలో సందడి చేశారు. చారిత్రక నేపథ్యం కలిగిన ఓరుగల్లు కోటను వివిధ దేశాల నుండి 25 మంది కోటను సందర్శించగా తెలంగాణ పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ వారికి ఒక్కొక్క శిల్ప సౌందర్యాన్ని వివరించుకుంటు చూపించారు. కళాతోరణం దాని విశిష్టత స్వయంభు ఆలయంలోని నాట్య మండపం నంది బ్రహ్మసూత్ర శివ లింగం సూర్య దేవాలయం, రామాలయం, ఏకశిలా కొండ కుష్మ హాల్, శృంగారపు బావి వాటిని చూపించుకుంటూ వాటి గురించి వివరించారు. అనంతరం రాతి కోటపై ఉన్న సెంటి టవర్‌పైకి చూసుకుంటూ మెట్ల అద్భుతాన్ని ఎంతో కొనియాడారు. కాకతీయుల గొప్ప డైనెస్ట్ అని వారు తెచ్చుకున్న కెమెరాలు శిల్ప సౌందర్యాన్ని ఒక్కొక్కటి అనువణువుగా ఫోటోలో బంధించుకు వెళ్ళారు.

## భూసమస్య పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి పత్రం

**ప్రజాపక్షం/వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండల తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం టియుసిఐ యూనియన్ హనుమకొండ జిల్లా ఆర్గనైజర్ మండల కుమారస్వామి ఆద్వర్యంలో నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్ కోమికి వినతి పత్రం సమర్పించారు,ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ కమ్మరిపేట గ్రామశివారు లోని ప్రభుత్వ భూమికి సంబంధించిన సర్వే నెంబరు 807/12 లో 1 18గుంటల భూమి గతంలో గద్దల కొమురయ్య పేర ఉండేది అనారోగ్య కారణాల రీత్య భూమిపైకి కబ్జాలో లేకపోయే సరికి అదేగ్రామానికి చెందిన వ్యక్తులు కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడి పట్టా చేసుకోవడం జరిగింది కనుక కొమురయ్యకు సంబందించిన భూమిని పరిశీలన చేసి తనభూమి తనకే ఇప్పించి పట్టాచేసి కుటుంభ సభ్యులను ఆదుకోవాలని తహశీల్దార్‌ను వేడుకోవడం జరిగింది కార్యక్రమంలో కుటుంబ బాధితులు గద్దల కొమురయ్య,లక్ష్మీ ,ప్రవీణ్,సామాజిక కార్యకర్త గురుమిల్ల రాజు,దండ నరసింహారెడ్డి,వెంకన్న,పీపానాయక్,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షుడు బొట్ల చక్రపాణి పిలుపు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వచ్చే నెల 12వ జరగబోయే అఖిల భారత సమ్మెలో జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు.మంగళవారం డిపిఓకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి కార్మికుల యొక్క హక్కులను హరిస్తుందని ఆయన అన్నారు. అందులో భాగంగానే ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చిందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికె ఉన్న హక్కులు చట్టాలు కాల రాయబడతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ చాలా ద్వారా వేతనాలు ఇవ్వాలని రెండో పిఆర్సి పరిధిలోకి వేతనాలు తేవాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కొనసాగించాలని జీవో నెంబర్ 51 సవరించాలని ఉద్యోగ భద్రత రిటర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని వీరందరినీ పర్మినెంట్ చేయాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. భవిష్యత్తులో ఈ హక్కుల కోసం పోరాటం చేయకుండా కోట్లు తెచ్చారని అందుకే ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గబ్బెట యాకన్న, పల్లె రామన్న,ఉపాధ్యక్షులు బొక్కల సుఖేందర్ పాల్గొన్నారు

## పాఠశాలను తనిఖీ చేసిన సర్పంచ్ స్రవంతి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కోలుకొండ ఎంపీపీఎస్ పాఠశాలను మంగళవారం గ్రామ సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్‌గౌడ్ తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు సంబంధించిన వసతులను మెరుగుపరచడం కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. గ్రామంలో ప్రైవేట్ విద్యాసంస్థల కంటే మెరుగైన విద్య విద్యార్థులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దుప్పట్ల పంపిణీ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని సూరారం, షాపెల్లి గ్రామాలలో గ్రామ పంచాయితి కార్మికులు, నిరుపేదలు, వికలాంగులకు దుప్పట్ల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. రేవూరి రమేష్ సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా చేపట్టారు. లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల పూర్ణచందర్ మాట్లాడుతూ గ్రామాలలో వైద్య, విద్యా సేవల కోసం సర్పంచ్‌లు లయన్స్‌క్లబ్‌తో కలిసి పనిచేయాలన్నారు. సర్పంచ్‌లు ప్రభాకర్, సుభాష్ చంద్రబోస్ ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అంచూరి యుగంధర్, లయన్స్ సభ్యులు శ్రవణ్ కుమార్, శ్రీధర్, రాజు, మాజీ వైస్ ఎంపీపీ ఏలియా, మమత, రాజు, ప్రభాకర్, బక్కయ్య, సారంగం, తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ నిర్వీర్యం చేసే కుట్ర మానుకోవాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి మాట్లాడుతూ ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే చర్యలు కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రీ ప్రైమరీ స్కూల్, పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలోనే కొనసాగించాలని, కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, ఆరోగ్య భీమా సౌకర్యాలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిడబ్ల్యుఒకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి విజేందర్, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అజయ్, కొడకండ్ల ప్రాజెక్ట్ అధ్యక్షులు బిక్షం, కార్యదర్శి మంగ, నిర్మల, సువర్ణ, శ్రావణి, ఉమ, దేవేంద్ర, సరిత, భాగ్య, పద్మ, శోభ, సులోచన రాణి, విజయకుమారి, సంతోష, జ్యోతి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు రూ.13500 విలువైన టేబుళ్లు అందజేత

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని హిమ్మత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తెలుగు స్కూల్ అసిస్టెంట్ మోదుగు వనజాత, ఆమె భర్త గంగుల పులిందర్ రెడ్డి రూ.13500 విలువైన టేబుళ్లు తరగతి గదికి అందజేశారు. పారు అందించిన వనజాత, పులిందర్‌రెడ్డి దంపతులను సర్పంచ్ మమత సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్, నాయకులు నీలమ్మ సోమిరెడ్డి, ఉప సర్పంచ్ రాజు, ఆదర్శ పాఠశాల కమిటి చైర్‌పర్సన్ రమ, వార్డు సభ్యులు,ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# పెట్టుబడుదారుల సేవలో బిజెపి ప్రభుత్వం

### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



**ప్రజాపక్షం/హనుమకొండ :** గడిచిన 12 సంవత్సరాల కాలంలో పెట్టుబడిదారుల సేవలో బిజెపి ప్రభుత్వం ఉందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ విమర్శించారు.మంగళవారం హనుమకొండ రామ్ నగర్ లోని సిఐటియు కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం టీ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ బిజెపి పాలనలో మోడీ ప్రభుత్వం పూర్తిగా కార్మిక, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం భారత కార్మిక వర్గాన్ని, ప్రజలను శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ధనికులు పేదల మధ్య తీవ్ర అంతరాలు పెరుగుతున్నాయని దీనికి మోడీ అనుసరిస్తున్న సరళీకరణ, ఆర్థిక విధానాలే కారణమని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. 77 సంవత్సరాల గణతంత్ర దినోత్సవంలో భారత రాజ్యాంగాన్ని పూర్తిగా విస్మరించి పరిపాలన కొనసాగిస్తూ దేశంలో కార్మిక వర్గంపై, రైతాంగం పై దాడి తీవ్రతరం చేస్తూ కార్మిక చట్టాలను మారుస్తూ, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి పెట్టుబడిదారులు ఏదేచ్ఛగా కార్మిక శ్రమను దోచే విధంగా కార్మిక కోడుల రూపకల్పన జరిగిందని భాస్కర్ అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఆఫీస్ బేరర్స్ జి ప్రభాకర్ రెడ్డి, బొల్లారపు సంపత్, సంగాల మొగిలి, శ్రీనివాస్, బరుపట్ల మహేష్,మెట్టు రవి, డి భాను నాయక్, లతోపాటు ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

## నయనం ప్రధానం




**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గోవిందాపురం గ్రామంలో ఉచితంగా జిల్లా అందత్వ నివారణ సంస్థ సూర్య స్వచ్ఛంద సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి శిబిరాన్ని మంగళవారం సర్పంచ్ బానోత్ రమా భగవాన్ నాయక్ ప్రారంభించడం జరిగింది.సుమారు 28 మంది కి డాక్టర్ మాధవరావు బృందం ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ చేయడం జరగగా 40 మందికి అద్దాలను పంపిణి చేయడం జరిగింది.అదేవిధంగా గ్రామంలో వివిధ రోగులకు పరీక్షలు అనంతరం మందులు పంపిణి చేశారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రాపంభించిన సర్పంచ్ బానోత్ రమా భగవాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కళ్ళు చాలా ప్రాముఖ్యమైనవని మన శరీరంలో అతి సున్నితమైనటువంటి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు.రోజురోజుకి కంటి సంబంధిత సమస్యలు ప్రజల్లో పెరిగిపోతున్నాయని అయితే మన గోవిందపురం ఊర్లో జిల్లా అందరితో నివారణ సంస్థ సూర్య స్వచ్ఛంద సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరిక్ష అదేవిధంగా ఆపరేషన్ చేయడం సంతోషంగా ఉందని ఇట్టి కార్యక్రమాన్ని తల పెట్టిన సంస్థకు ఆమే ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కామపాటి వెంకన్న ప్రభాకర్‌రావు యాకయ్య దేవేందర్ వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గోన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల కు సమన్యాయం జరిగిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. భూపాలపల్లి మున్సిపాల్టీ పరిధిలోని 5వవార్డు కృష్ణా కాలనీలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బస్తీ బాట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి 5వ వార్డు కృష్ణ కాలనీలో ఇంటింటా తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాలనీలో నెలకొన్న సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాలనీ వాసుల సౌకర్యార్థం నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడంతో సింగరేణి పర్యవేక్షణ లేకుండా పోయిందని, ప్రస్తుతం అది అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.కృష్ణ కాలనీలో చెత్త పేరుకుపోయిన పట్టించుకునే వాడే లేడని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యేకు, భూపాలపల్లికి వస్తున్న మంత్రులకు ఇవన్నీ కనబడడం లేదా అని ప్రశ్నించారు. విమర్శకు ప్రతి విమర్శ సమాధానం కాదని, ప్రజల సమస్యలు పరిష్కరించే పనులు చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. కృష్ణ కాలనీలోని భూములను సింగరేణి నేరుగా ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రత్యేక జీవో ద్వారా భూములు ఇప్పించి,ఒక్క పైసా ఖర్చు లేకుండా పట్టాలు అందజేశామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్వచ్ఛమైన గోదావరి జలాలను సరఫరా చేసి కాలనీ వాసుల నీటి కష్టాలను తీర్చిన విషయాన్ని గుర్తు చేశారు.భూపాలపల్లిలో అభివృద్ధికి రెండు సంవత్సరాల్లో భూపాలపల్లికి రూపాయి నిధులు రాలేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఇచ్చిన హామీలు అమలు చేయాలన్న, ప్రజలను మాయ మాటలతో మోసం చేసే నాయకులకు బుద్ధి చెప్పాలని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని రమణ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సెగ్గం సిద్ధు, బిఆర్ఎస్ నాయకులు లట్ట రాజబాబు, గడ్డం కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్‌ఎడ్ల మౌనిక శ్రీనివాస్, మేకల మల్లేష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**ప్రాచీన సాంప్రదాయాలు ఆచారాలు సంస్కృతిని కాపాడడానికి ముగ్గుల పోటీలు ఎంతో ఉపయోగపడతాయని 33వ డివిజన్ కార్పొరేటర్ ముస్కమల్ల అరుణ సుధాకర్ అన్నారు. 33వ డివిజన్ శ్రీ వినాయక నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి కార్పొరేటర్ సుధాకర్ బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారు పట్టుదలతో పాటు పోటీతత్వం ఏర్పడినప్పుడు తప్పకుండా విజేతలుగా రాణిస్తారని ఆయన అన్నారు. ప్రతి ఇంటి ముందు ప్రతి దినం ముగ్గులతో అలంకరించినట్లయితే తమ ఇంటితో పాటు పరిసర ప్రాంతాలు అన్ని అందంగా కనిపిస్తాయని అన్నారు. ఈ ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి మియాపురం పూజిత, ద్వితీయ బహుమతి సముద్రాల సుప్రియ, తృతీయ బహుమతి మహేశ్వరి అందుకోగా ముగ్గురు కాన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె (ఐజెయు) డైరీని ఆవిష్కరించిన కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ :**తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజెయు) 2026 డైరీని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషషేక్ మంగళవారం ఆవిష్కిరించారు. కలెక్టర్ చాంబర్‌లో ఆవిష్కరించి టియూడబ్ల్యూజే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే సంఘాల్లో మొదటిదిగా ఉందన్నారు. పూర్తి సమగ్ర సమాచారంతో డైరీని రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి మల్లారెడ్డి, సురిగల బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పార్నంది వెంకటస్వామి, వంగ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నర్సింగ్ జిల్లా అధ్యక్షులు జన్ను కుమార్, ముఖ్య సలహాదారు బీఈ రాణి, ముఖ్య కార్యదర్శి బి.రాజు, వైస్ ప్రెసిడెంట్ సురేష్, శ్యామల, గీత, కోశాధికారి,బి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## జాతరకు భారీ బందోబస్తు : ఎస్ఐ గిరిధర్‌రెడ్డి

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చింతలగట్టు వట్టెవాగు జాతరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు గూడూరు మండలం ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చింతలగట్టు వట్టెవాగు జాతర ఏర్పాట్లును పరిశీలించారు. ఈసందర్బంగా ఎస్సై గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే భక్తులకు సౌకర్యాలు సరిగా ఉన్నాయా లేవా అని ఆరా తీశారు. అదువిధంగా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రేపటి నుండి జాతర ప్రారంభం కానుండ్డగా అన్ని విధాలుగా పర్యవేక్షిస్తామని ఆయన తెలిపారు.

## వెంకటనారాయణకు పలువురి నివాళి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** పిఆర్‌టియు రాష్ట్ర మాజీ అసోసియేట్ ప్రెసిడెంట్, వరంగల్ ఉమ్మడి జిల్లా ఎఇఒలసంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు దివంగత చెన్న వెంకటనారాయణ పరమ పదించి 8 వ రోజు అయినందున వారికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబమునకు ప్రగాఢ సానుభూతి తెలియ జేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మందల తిరుపతి రెడ్డి, పలీత శ్రీహరి, బాల్నే రామయ్య, వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు, జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు దండ కోమల్ రెడ్డి,డిజిటియు రాష్ట్ర అధ్యక్షుడు కొమురయ్య పెండ్యాల, రిటైర్డ్ ఎంఇఒ దుప్పటి మొగిలయ్య మోహనరావు, గండ్ర మధుసూధన్ రెడ్డి, బూర నారాయణ, మాజీ ప్రధాన కార్యదర్శి, శ్రీకలకండ కృష్ణ మూర్తి , పిఆర్‌టియు మాజీ మండల అధ్యక్షులు, దుప్పటి సదానందం, హెడ్ కానిస్టేబుల్,రిటైర్డ్ ఎస్ఏ రవ్వ రమేశ్, రిటైర్డ్ హెచ్‌ఎం ముచ్చింతల హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు ఆహ్వానం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** నర్మెట మండలంలోని అమ్మాపురం గ్రామ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవానికి భక్తులను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు అమ్మాపురం గ్రామ సర్పంచ్ బోలగాని రేఖ బాపురాజు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి నర్మెట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గోపగోని శ్రీధర్‌గౌడ్ గౌరవ అతిథిగా హాజరుకానున్నారన్నారు. జాతరను విజయవంతం చేయాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సురేందర్, సీనియర్ నాయకులు రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని,అర్హులైన ప్రతి పేదకుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింప చేస్తామని సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ ఎర్రబోలు రాజారెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని నర్సాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్‌లను రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో పేరు రాని అర్హులైన ప్రతి ఒక్కరికి రెండవ విడతలో న్యాయం చేస్తామన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ పార్టీ అనేక పథకాలను అమలు చేస్తుందనారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామికి,సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పూజల హరికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ నేత కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని ఇటికాల పల్లి గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దూడల శ్రీనివాస్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందగా ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.53వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం బీఆర్ఎస్ అధ్యక్షులు చంద్రారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఆయన వెంట ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటరెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో తన కుమారుడిని చేర్పించిన తహసీల్దార్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న సరస్వతి తన కుమారుడిని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నాలుగవ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుల తల్లి సర్కార్ బడిలో ఉండే అన్ని రకాల వసతులు ఉంటాయని తెలిపారు. తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలనే లక్ష్యంతో పాఠశాలలో చేర్పించినట్లు ఆమె చెప్పారు. పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు సామాజిక సేవలో అందరికీ ఆదర్శం

మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట :** ఆర్యవైశ్యులు సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందు వరుసలో నిలుస్తారని..గ్రామ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయిలో వైశ్యులు చేసే సేవ కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట వాసవీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ఎన్నో కార్యక్రమాలకు నాంది పలికింది సిద్దిపేట అన్నారు. అన్ని రకాల సేవకార్యక్రమాలు పాలుపంచుకుంటారన్నారు. గల్లీ నుండి ఢిల్లీ దాక సామాజిక సేవ కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ముందువరుసలో నిలుస్తారని కొనియాడారు. వ్యాపారం కోసం ఎంత కష్టపడుతారో అంతే ప్రేమతో సేవ కార్యక్రమాల్లో ముందుంటారన్నారు. ఆధ్యాత్మిక, దైవిక సామాజిక సేవ కార్యక్రమాల్లో మీ సేవ ఎంతో గొప్పదన్నారు. కొత్త కార్యవర్గం సామాజిక సేవలో గతంలోకంటే ఎన్నో కార్యక్రమాలు చేసి ఆదర్శంగా నిలువాలన్నారు. అందుకోసం నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. క్లబ్ నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించి అభినందించారు. వాసవి క్లబ్ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి, వాసవి క్లబ్ అధ్యక్షుడు కూర శ్రీనివాస్. ప్రధానకార్యదర్శి నాగమల్ల కిషన్, కోశాధికారి బుక్క అరుణ్, వనిత క్లబ్ అధ్యక్షులు కూర ఉమారాణి. ప్రధాన కార్యదర్శి సంధ్య. కోశాధికారి బుక్క ప్రతిభ, యూత్ క్లబ్ అధ్యక్షులు బుక్క సంతోష్,ప్రధాన కార్యదర్శి మంచాల దుర్గప్రసాద్. కోశాదికారి చింత శివకుమార్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రతినిధులు గంప శ్రీనివాస్. కొర్తివాడ రాజేందర్, కొత్త వెంకటేశ్వర్‌రావు. మాంకాల నవీన్. గంప కృష్ణమూర్తి. పుల్లూరు శివకుమార్. శశాంక్,హరికిరణ్, రాజేంద్రప్రసాద్,మురంశెట్టికుమార్, కొమురవెల్లి అంజయ్య, అయిత బాలరాజేశం, యాద శ్రీనివాస్, చందా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట మున్సిపాల్టీలో ఎజెండా కాపీలు కాల్చిన కౌన్సిలర్లు

మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టిన కాంగ్రెస్,బిజెపి కౌన్సిలర్లు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట మున్సిపాల్టీలో నిధులు పక్కదారి పట్టిస్తున్నారని కాంగ్రెస్ కౌన్సిలర్లు సాకి బాల్ లక్ష్మి ఆనంద్, ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి.వయ్యావుల పూర్ణిత ఎల్లం. రియాజోద్దీన్, బిజెపి కౌన్సిలర్ రాధవేణుగోపాల్‌లు, కాంగ్రెస్ నాయకుల ఆలకుంట మహేందర్‌లు ఆరోపించారు. మంగళవారం సిద్దిపేట మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం నుండి బయటకు వచ్చిన కాంగ్రెస్, బిజెపి కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలోనే ఎజెండా కాపీలను కాల్చి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులను కులసంఘాలకు కేటాయిస్తూ నిధులకు పక్కదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ బిఆర్ఎస్ కౌన్సిలర్ సొంత వ్యవసాయ పొలానికి మున్సిపల్ నిధులతో సిసి రోడ్డు నిర్మించుకోవటం నిధుల దుర్వినియోగానికి పరాకాష్ట అన్నారు. మున్సిపల్ చైర్మన్. కమిషనర్ కుమ్మక్కై పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ బిఆర్ఎస్ కౌన్సిలర్‌గా మాదిరిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సిద్దిపేట మున్సిపాల్టీలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని వెంటనే డిమాండ్ చేయాలన్నారు. మున్సిపల్ జరుగుతున్న అవినీతిపై రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి, డిఎంఎకు ఫిర్యాదు చేయనున్నారు.

# మన్నాన్‌పల్లి జాతరకు ఎమ్మెల్యే పల్లాకు ఆహ్వానం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని మన్నాన్‌పల్లిలో త్వరలో జరుగనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి బీఆర్ఎస్ నేతలు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ఈనెల 29న వస్తానని హామీ ఇచ్చారని మాజీ సర్పంచ్ తార శ్రీధర్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి వెల్లడించారు.

# రాజయ్యకు రాజకీయ సమాధి కట్టేందుకే దిగిన త్రిమూర్తులు

ఇకపై రాజయ్య కడియం జోలికొస్తే సహించేది లేదు:మారుజోడు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రాబోయే రోజులలో మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు బీఆర్ఎస్ పార్టీలో రాజకీయ సమాధి చేయడానికి మున్సిపల్ ఎన్నికల పేరుతో త్రిమూర్తులు దిగివారి అనుచరులకు ఇంచార్జి బాధ్యతలు అప్పగించడానికి పావులు కదుపుతున్నారని, రాజయ్య ఇకనైనాకళ్ల తెరిచి బీఆర్ఎస్ పార్టీలో నీ స్థానం ఏంటో సరిచూసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి హితవు పలికారు. మంగళవారం మండల కేంద్రంలోని రాంబాబు స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ముగ్గురు కలిసి నాలుగు రోజుల క్రితం ఘనపూర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముగ్గురు కలిసి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని చెప్పి రాజయ్యను విస్మరించడం వెనుక ఆంతర్యం ఏమిటో వారికే తెలియాలన్నారు. ఇప్పటికైనా రాజయ్య కడియంపై, వారి కుటుంబంపై లేనిపోని నిరాధార ఆరోపణలు మానుకుని, బీఆర్ఎస్ పార్టీలో తన స్థానం ఏంటో తెలుసుకోవాలని హితవుపలికారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇప్పటికే నియోజకవర్గంలో రూ.1400 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చి స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డితో పనులు ప్రారంభోత్సవం చేశారన్నారు. నియోజకవర్గ ప్రజలకు పల్లా, ఎర్రబెల్లి, పోచంపల్లి వీళ్లంతా ఎవరో, ఏంటో బాగా తెలుసన్న విషయం ఇకనైనా గుర్తుంచుకుని మాట్లాడాలని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి, రాంమూర్తి, బుచ్చయ్య, శ్రవణ్, మండల అధ్యక్షుడు రవి గౌడ్, నాయకులు ,సర్పంచ్‌లు వీరస్వామి, అబ్రహం, అశోక్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి కలిసి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎం సహాయ నిధి కింద 34 మంది లబ్దిదారులకు రూ.11లక్షల 40వేల చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవిగౌడ్, నాయకులు సిద్దేష్, రమేష్, సర్పంచ్‌లు వీరస్వామి, అశోక్, అబ్రహం, నాయకులు శివకుమార్, బుచ్చయ్య, శ్రవణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మేడారంకు బస్సు సర్వీస్‌ను ప్రారంభించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండల కేంద్రం నుండి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లేందుకై ఆర్టీసీ బస్సు సర్వీసును మంగళవారం మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు బస్సు సర్వీసులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు సర్వీసులను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్ స్వాతి, ఆర్టీసి సేఫ్టీ వార్డెన్ సురేందర్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్ చందర్‌రెడ్డి, సర్పంచ్ ఉమారాణి రాజీవ్, నాయకులు రవిగౌడ్, సిద్దేష్, రమేష్, సర్పంచ్‌లు వీరస్వామి, అశోక్, అబ్రహం, శ్రీనివాస్, నాయకులు మహేందర్‌రెడ్డి, రాంమూర్తి, బుచ్చయ్య, శ్రవణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలని బ్యాంక్ ఉద్యోగుల సమ్మె




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:**బ్యాంక్ ఉద్యోగులకు వారంలో ప్రతి శనివారం సెలవు ఇవ్వాలని,బ్యాంకులకు వారంలో ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలని యూనియన్ బ్యాంక్ అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ సిద్దిపేట రీజియన్ రీజినల్ సెక్రెటరీ బి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్యాంకులకు ఐదు రోజుల పని దినాల అమలు కోసం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట పట్టణంలోని పలు బ్యాంకుల ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మె చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగ చరిత్రలో మొట్టమొదటి సారిగా బ్యాంక్ ఉద్యోగులు సింగిల్ ఎజెండాతో సమ్మె చేస్తున్నామని,వెంటనే కేంద్ర ప్రభుత్వం ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిజిటల్ లావాదేవీలు పెరిగినా బ్యాంక్ ఉద్యోగులు మాత్రం ఇంకా అధిక ఒత్తిడితో వారానికి ఆరో రోజులు పని చేయాల్సిన పరిస్థితి కొనసాగుతుందన్నారు. తక్షణమే బ్యాంకింగ్‌లో వారంలో ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు క్రాంతికుమార్,మహేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ ఉన్న వారికే ప్రెస్ స్టిక్కర్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** తెలంగాణలో జర్నలిజం విలువలను కాపాడేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సామాజిక సేవా కార్యకర్త, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగరబోయిన మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు. కేవలం అధికారిక అక్రిడిటేషన్ కార్డు కలిగిన జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లను ఉపయోగించాలని సమాచారం పౌర సంబంధాల శాఖ జారీ చేసిన మెమోను ఆయన స్వాగతించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా ప్రెస్ స్టిక్కర్లు వాడుతూ జర్నలిజం ముసుగులో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం హర్షణీయమన్నారు. నిజమైన జర్నలిస్టులకు రక్షణ కల్పించేలా ప్రభుత్వం జీవో 252 ద్వారా సవరణలు చేయడం శుభపరిణామమన్నారు.

## మద్యపాన నిషేధ ఆమోద తీర్మానం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో మద్యపానాన్ని నిషేధిస్తూ.. తీర్మానం చేసి స్థానిక ఎస్సై కి అందజేశారు. నిజాంపేట మండలం తిప్పనగుళ్ల గ్రామంలో గ్రామ సభ నిర్వహించి మద్యపాన నిషేధాన్ని తీర్మానం చేసి స్థానిక ఎస్ఐ రాజేష్ కి సర్పంచ్ మంగిలి పల్లి మంజుల రమేష్ తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు నడిపిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హెచ్చరించారు. ఉపసర్పంచ్ స్వర్ణలత, పాలక వర్గ సభ్యులు ఉన్నారు.



## ఉపాధ్యాయురాలికి ఘనసన్మానం

**ప్రజాఫక్షం/కొండాపూర్ :** కొండాపూర్ మండలం మన్సాన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ప్రదానోపాద్యాయురాలు విజయలక్ష్మి పదవి విరమణ సందర్భంగా సోమవారం ఘనంగ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి ధశరథ్ మాట్లాడుతూ ఉపాద్యాయుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. విజయలక్ష్మి దంపతులను అదికారులు, ఉపాద్యాయులు ,విద్యార్థులు, పూలమాలలు శాలువాలు జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## బిజెపి కార్యదర్శిగా శ్రీకాంత్ నియామకం

**ప్రజాపక్షం/కొండాపూర్ :** బిజేపి జిల్లా కార్యాలయ కార్యదర్శిగా కొండాపూర్ మండల మల్లేపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ మంగళవారం నియమితులయ్యారు. ఈ సందర్బంగా రాష్ట్ర బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ సిరిగిరి శ్రీకాంత్‌కు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. కార్యక్రమంలో కృష్ణ మూర్తి తో ఆయన మిత్ర బృందం పాల్గొన్నారు.

## చక్రస్నానంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** చారిత్రాత్మక చరిత్ర కలిగిన శ్రీ తిరుమల నాథ స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. చల్మెడ గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణం, బండ్ల ఊరేగింపు, రథం తిరుగుట, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి, డైరెక్టర్ బాజా రమేష్, కాకి రాజయ్య ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# నిబంధనల మేరకు మున్సిపల్ ఎన్నికల నిర్వహణ

### అడిషనల్ కలెక్టర్ పాండు




**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించి విజయవంతమైన ఎన్నికలకు తోడ్పాడాలని అడిషనల్ కలెక్టర్ పాండు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మున్సిపల్ కమీషనర్లు, రిటర్నింగ్ అదికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు టిఓటిలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రతి ఎన్నికల అధికారి బాధ్యతకుతంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు నిబందనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికల నిర్వహణ జరగలన్నారు. రిటర్నింగ్ అధికారులు ,అసెస్టింట్ రిటర్నింగ్ అధికారులు పాత్ర ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ పరిశీలన, ఉపసంహరణ ,పోలీంగ్ ఓట్ల లెక్కింపు, వరకు ప్రతి దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 11 మంది మున్సిపల్ కమిషనర్లు ,103 మంది రిట్నరింగ్ అదికారులు , 103 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు 22 మంది ట్రైనింగ్, ఆఫ్ ట్యూటర్ శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల నోడల్, అధికారి రామచారి , మున్సిపల్ కమీషనర్లు, రిటర్నింగ్ అదికారులు ,అసిస్టెంగ్ రిటర్నింగ్ అధికారులు టీఓటీలు పాల్గొన్నారు.

# చట్టం ఉల్లంఘన తగదు

### డాక్టర్ ఆర్షియా సేథి

**ప్రజాఫక్షం/పటాన్‌చెరు :** చట్టాలను గౌరవిస్తే అవి చట్టపరమైన రక్షణలకు కల్పిస్తాయని చట్ట ఉల్లంఘన తగదని పుల్ బ్రైట్ పెలో (రెండుసార్లు) విద్యావేత్త కేఆర్ఐ పౌండేషన్ వ్యవస్థాపకురాలు, అన్‌మ్యూట్ సహ వ్యవస్థాపకురాలు ,డాక్టర్ ఆర్షియా సేథి స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్ లోని లలిత ప్రదర్శన కళలు, విభాగం ఆద్వర్యంలో ,మౌనాన్ని వీడడం నేటి భారత దేశంలో కళలు, చట్టం అంశలపై మంగళవారం ఆమె అతిథ్య ఉపన్యాసం చేశారు.

**ఐపిఆర్‌లో కాపిరైట్ జీఐలపై వివరణ :**
ఉడాక్టర్ సేథీ మేదోసంపద హక్కుల (ఐపిఆర్‌పై సమగ్ర అవలోకనం అందించారు. సాహిత్య, సంగీత రచనల్లో కాపిరైటీ ,బౌగోళిక సూచనలు (జీఐ) మినహాయింపులపై దృష్టి సారించి చారిత్రక న్యాయ కీసుల ద్వారా వాదనలు వినిపించాయి.ఐపిఆర్ పారిశ్రామిక ,శాస్త్రీయ ,సాహిత్య కళారంగాల్లో సృజనలను రక్షిస్తాయని ,ఉద్యోగాలు, ఆదాయం , ఆర్థికవృద్ధికి కీలకమని విశదీకరించారు. కాపీ రైట్ చట్టం మినహాయింపులు వివరించారు. కాపీరైట్ ,ట్రేడ్ మార్కులు ,సాహిత్య దొంగతనం, పైరసీపై వివరించారు. 1957 కాపిరైట్ చట్టం 2012 సవరణలు ,ప్రింటు, నుంచి సంగీతం వర్తింపులు చేప్పారు.
కళా సంప్రదాయాల్లో గురువుల హక్కులు, గౌరవించాల్సిన గుత్తు హక్కు కోరకూడదని మినహియింపులు క్రియేటివ్ కామన్స్ నైతిక హక్కులు చర్చించారు. కార్యక్రమంలో వివరాలు కార్యక్రమ సమన్వయాకర్త వైష్ణవి అతిథిని స్వాగతించి పరిచయం చేశారు. లలిత ప్రదర్శన ,కళలు, విభాగానికి చెందిన డాక్టర్ లలిత సిందూరు డాక్టర్ ఆదిశేషయ్య జ్ఞాపిస్తో సత్కరించారు.

# ఫిట్‌నెస్ లేని బస్సు : విద్యార్థులకు తృటిలో తప్పిన ప్రమాదం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రయివేట్ పాఠశాలలను జిల్లా ఉన్నతాధికారులు, మండల విద్యాధికారులు పట్టించుకోకపోవడం వల్ల శివ్వంపేట శ్రీకృష్ణ టాలెంట్ స్కూల్ బస్సుతో నిత్యం తిప్పలు పడుతూ ప్రమాదబారిన పడకుండా విద్యార్థులను చుట్టుపక్కల రైతులు కాపాడిన ఘటన మండలంలోని చెందిరెడ్యతండా మద్యన మంగళవారం చోటుచేసుకుంది. ప్రత్యక్షసాక్షలు, విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన శివ్వంపేటలోని శ్రీకృష్ణ టాలెంట్ స్కూల్‌లో గోమారం, చెంది, పలు గిరిజన తండాల నుంచి విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాల నుంచి విద్యార్థులను తీసుకురావడానికి వెళ్లిన బస్సు విద్యార్థులను ఎక్కించుకొని వస్తున్న క్రమంలో చెందిరెడ్యతండా శివారులో బస్సు ట్రబుల్‌తో ఆగిపోయింది. దీంతో బస్సు డ్రైవర్ విద్యార్థులచే నెట్టించాడు. ఈ క్రమంలో బస్సు ముందుకు వెళ్లకుండా వెనకవైపు వెళ్లింది. బ్రేకుల్ ఫెయిల్ కావడంతో విద్యార్థులు కేకలు వేశారు. చుట్టుపక్కల రైతులు, వాహనదారులు బస్సును ఆపేందుకు పెద్దపెద్ద కర్రలు, రాళ్లు వేసి బస్సును ఆపారు. ఫిట్‌నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలమీదకు తెస్తున్నారని, ఎవరికైనా ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.



# రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు జగ్గారెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్

### సంగారెడ్డి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పటాన్ చెర్వుకు తరలిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా కందిలో కొనసాగుతున్న జిల్లా రిజిస్ట్రార్ అలాగే సంగారెడ్డి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పటాన్‌చెరకు తరలిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి హెచ్చరించారు. పటాన్‌చెరు మండలం కర్దనూర్ వద్ద ఇంటిగ్రేటెడ్ ఆఫీసులోకి తరలించే కుట్రలు జరగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కార్యాలయాలను పటాన్‌చెర్వు కు ఎలా తరలిస్తారని అధికారులను ప్రశ్నించారు. తరలింపు నిర్ణయాన్ని అధికారులు తక్షణమే విరమించుకోవాలని హెచ్చరించారు. ప్రస్తుతం ఇదే కందిలో కొనసాగుతున్న పటాన్ చెరు సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని నిరభ్యంతరంగా పటాన్‌చెర్వుకు తరలించుకు పోవచ్చునని జగ్గారెడ్డి సూచించారు. అంతే కాని సంగారెడ్డి జిల్లా కార్యాలయాలు ఎలా? ఎందుకు తరలిస్తారని ప్రశ్నించారు. జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో తాను స్వయంగా మాట్లాడే వరకు ఎలాంటి తరలింపు ఆలోచన చేయవద్దని రిజిష్ట్రేషన్ శాఖ అదికారులకు జగ్గారెడ్డి సూచించారు. ఇది తన హెచ్చరికలా చూడాలన్నారు.



## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా వెంకటేశం ఎన్నిక

**ప్రజాపక్షం/పాపన్నపేట :** పాపన్నపేట మండలం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా నీరుడి వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండల పరిధిలోని లక్ష్మీనగర్ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సర్పంచ్ ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచులు పాల్గొని సర్పంచ్ల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా నీరుడి వెంకటేశం (అబ్లాపూర్ సర్పంచ్), ఉపాధ్యక్షులుగా విజయదుర్గ (లక్ష్మీనగర్), సాయి రెడ్డి (రామతీర్థం), ఎర్ర వెంకయ్య (పోడ్చన్ పల్లి), జనరల్ సెక్రెటరీగా పాశం సిద్ధిరాం రెడ్డి (గాంధారి పల్లి), కోశాధికారిగా నిమ్మలగారి సిద్ధప్ప (పాత లింగయ్య పల్లి), జాయింట్ సెక్రెటరీ పాత లోతు శంకర్ (నర్సింగ్ రావు పల్లి), కార్యవర్గ సభ్యులుగా గుండు గారి అనిత (శేరీపల్లి), పిట్ల నాగరాజ్ (ముద్దాపూర్), పాపగారి రాణమ్మ రమేష్ యాదవ్ (సీతానగర్)లో ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద నాయక్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, జిల్లా నాయకులు ప్రశాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లప్ప, ఏడుపాయల మాజీ చైర్మన్ బాల గౌడ్, మాజీ ఎంపీపీ సొంగ పవిత్ర దుర్గయ్య, ఆరేపల్లి రాజశేఖర్, ప్రేమ్ కుమార్, సంతోష్ రెడ్డి, సతీష్, భరత్, సూఫీ పాల్గొన్నారు.



## డాక్టర్ సాయిసౌమ్యకు ఉత్తమ అవార్డు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల ప్రజలకు చేరువై నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న శివ్వంపేట ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సాయిసౌమ్యకు ఉత్తమ అవార్డు లభించింది. భారత గణతంత్ర్య దినోత్స వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న సాయిసౌమ్యకు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అభినందనలు తెలిపారు. మండల ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.



## మొట్టమొదటిగా పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా నస్కల్ గ్రామంలో 30 ఇండ్లు మంజూరు అయినప్పటికీ మొట్టమొదటిగా దంతరమైన మల్లవ్వ భర్త స్వామి సంబంధించిన ఇందిరమ్మ ఇల్లు పూర్తి అయ్యిందని హౌసింగ్ ఏఈ సంధ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో 30 ఇండ్లు మంజూరు కాగా మల్లవ్వ ఇల్లు త్వరితగతిన పూర్తి చేసి గ్రామానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరూ ఇదే విధంగా వారి వారి ఇల్లను త్వరితగతిన పూర్తి చేసి వారికి అందవలసిన బిల్లులు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మమత ఉపసర్పంచి పాగాల దేవరాజు నాతి లక్ష్మా గౌడ్ పాల్గొన్నారు.

## బిటి రోడ్డు నిర్మాణానికి మిషన్ భగీరథ పైపుల ధ్వంసం..



**ప్రజాపక్షం/నేరడిగొండ:**నేరడిగొండ మండలంలోని గాజిలి,గాంధారి,కి వెళ్లే మార్గంలో ఐటీడీఏ ద్వారా మంజూరైన బిటి రోడ్డు పనులు జరుపుతున్న కాంట్రాక్టర్ జెసిబి ఎర్త్ మూవర్స్ పనులను కొనసాగిస్తున్న సందర్భంలో మిషన్ భగీరథ పైప్ లైన్లు ఎక్కడికక్కడ ధ్వంసమై గత నెల నుండి ఆయా గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయి నానా అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.అసలే ప్రభుత్వ పథకాలకు అందకుండా ఉన్న గ్రామాలకు ఇప్పుడిప్పుడే రోడ్డు మార్గం అవుతున్న సందర్భంలో ఒక పని మంజూరు అయితే ఇంకో పని ధ్వంసం అవడం చుస్తే ఈ సమస్యను ఎవరు పరిష్కారం చేస్తారో తెలియడం లేదని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపులను కాంట్రాక్టర్ ద్వారా అయినా లేదంటే మిషన్ భగీరథ అధికారులైన బిగించి నీటి సరఫర చేయాలని కోరుతున్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు సన్మానం..



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైనా ఖానాపూర్ మండల ఇపంచాయతీ ఆపరేటర్ సాగర్,వీబీజీరామ్ జీ ఆపరేటర్ హరీష్ గౌడ్‌లు నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా ఖానాపూర్ ఎంపీడీవో రమాకాంత్,ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావులు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇపంచాయతీ ఆపరేటర్ సాగర్,హరీష్ గౌడ్ లను శాలువాలతో సన్మానించారు.వారి సేవలకు ఉత్తమ ఉద్యోగులుగా కావడం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుపరిండెంటెంట్ స్వామి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.
ఫోటో 27 నిర్మల్ 09

## రేపు మండల స్థాయి సిఎం కప్ పోటీలు..

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:** తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలోని యువతి,యువకుల క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సీఎం కప్ పోటిలను నిర్వహించాడం జరుగుతుంది.సీఎం కప్ క్లస్టర్ స్థాయి పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులు ఈ నెల 29,30 తేదీలలో మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని క్రీడాకారులు న్యూ లోలం గ్రామంలోని లిటిల్ స్కాలర్ హై స్కూల్ ప్రాంగణంలో 9 గంటలకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని క్రీడాకారులు సకాలంలో వచ్చి క్రీడలలో పాల్గొనాలని,మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు డివిజన్ స్థాయి పోటీలను పంపడం జరుగుతుందని ఎంపీడీవో అరుణ రాణి,పిడి అంబాజీ తెలిపారు.

## వన్యప్రాణి-మానవ సంఘర్షణపై ప్రాంతీయ స్థాయి అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**అటవీ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న గ్రామాల్లో వన్యప్రాణుల వల్ల మానవులకు ఎదురవుతున్న సవాళ్లు,వాటి పరిష్కార మార్గాలపై నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రాంతీయ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు.బాసర సర్కిల్ చీఫ్‌ప కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శర్వానన్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సదస్సుకు నిర్మల్, ఆదిలాబాద్‌ద, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల నుంచి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు భారీగా తరలివచ్చారు.అటవీ సరిహద్దు గ్రామాల్లో వన్యప్రాణుల సంచారం వల్ల ఏర్పడే సంఘర్షణలను ఎలా ఎదుర్కోవాలి, ప్రాణ, ఆస్తి నష్టాలను ఎలా నివారించాలనే అంశాలపై ఈ సందర్భంగా లోతైన చర్చలు జరిగాయి.అ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖ్దేవ్ బోబడే,ఆదిలాబాద్ డి.ఎఫ్.ఓ ప్రశాంత్ పాటిల్,జగిత్యాల డి.ఎఫ్.ఓ రవి ప్రసాద్,నిర్మల డి.ఆర్.డి.ఏ పీడీ విజయలక్ష్మి పాల్గొ




న్నారు.అటవీ గ్రామాల్లో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై ప్రజాప్రతినిధులు అందించిన సలహాలు, సూచనలను అధికారులు స్వీకరించారు.ముఖ్యంగా వన్యప్రాణుల రక్షణతో పాటు మానవ భద్రతను పెంపొందించేందుకు విద్యుత్, వ్యవసాయ, రెవెన్యూ, వెటర్నరీ శాఖలు అటవీ శాఖతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని నిర్ణయించారు.ఈ సదస్సులో వరల్డ్ వైడ్ లైఫ్ ఫండ్(డబ్ల్యూ,డబ్ల్యూ,ఎఫ్) తెలంగాణ డైరెక్టర్ ఫరీదా తంపాల్, వివిధ జిల్లాల ట్రైబల్ వెల్ఫేర్,హార్టికల్చర్ అధికారులు, ఎలక్ట్రిసిటీ, అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు. అలాగే అటవీ మండలాధికారులు నాగిని భాను,చిన్నా,శివ కుమార్,హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సోసైటీ ప్రతినిధులు,అరణ్య ఎన్జీవో సభ్యులు,సర్పంచులు,అటవీ క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొని వన్యప్రాణిమానవ సంఘర్షణను తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## కార్మిక హక్కుల సాధనలో టిబిజికెఎప్ పాత్ర చిరస్మరణీయం



**ప్రజాపక్షం/కాసిపేట:**కార్మిక హక్కుల సాధనలో టిటిబిజికెఎస్ యూనియన్ పాత్ర చిరస్మరణీయమని ఆ సంఘం నాయకుడు కారుకూరి తిరుపతి అన్నారు. మంగళవారం కాసిపేట 2 గనిపై యూనియన్ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీనియర్ నాయకులు పోషం, ప్రభాకర్ చేతుల మీదుగా యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ 2014లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెండింగ్‌లో ఉన్న 3400 మందికి ఒకేసారి ఉద్యోగాలు కల్పించిన ఘనత టిబిజికెఎస్ యూనియన్‌దేనని తెలిపారు. 1998లో జాతీయ సంఘాలు రద్దు చేసిన డిపెండెంట్ ఉద్యోగాలను 2017లో కారుణ్య నియామకాలుగా తిరిగి తీసుకువచ్చామని పేర్కొన్నారు. మ్యాచింగ్ గ్రాంట్, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, పది లక్షల వడ్డీ లేని రుణం, క్వాటర్లలో ఉచిత ఏసి కనెక్షన్ వంటి 70కి పైగా హక్కులను సాధించినట్లు ఆయన వివరించారు. అనంతరం నాయకుడు సారంగపాణి మాట్లాడుతూ ప్రస్తుతం గెలిచిన సంఘాలు మెడికల్ బోర్డు నిర్వహణలో విఫలమవుతున్నాయని విమర్శించారు. కొత్త సర్క్యులర్లు తీసుకువస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, కంపెనీ లాభాలను దారి మళ్లిస్తుంటే ప్రశ్నించలేకపోతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దుర్గం శివ, గోళెం సతీష్, యాదగిరి, రాజేష్, విశాల్, ముద్దం వెంకటేష్, మహేందర్, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల చూపు బిజెపి వైపు



**ప్రజాపక్షం/నస్పూర్:**రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ శ్రీరాంపూర్ జోన్ 26వ డివిజన్ సుందరయ్య కాలనీ, 3వ డివిజన్ కృష్ణ కాలనీల్లో ఆయన గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయగా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే బాటలో పయనిస్తోందని ఆరోపించారు.దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని రఘునాథ్ పేర్కొన్నారు. మంచిర్యాలలో బిజెపి మేయర్ అభ్యర్థి గెలిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, సత్రం రమేష్, బరుపాటి మారుతి, రావణవేణి శ్రీనివాస్, పానుగంటి మధు, బుసారపు తిరుపతి, మహేందర్, సిరికొండ రాజు పాల్గొన్నారు.

## అచ్చెల్లి గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



**ప్రజాపక్షం / సిర్పూర్ టి:**మండలంలోని అచ్చెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపిడిఒ సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని పెద్దబండ, న్యూ కాలనీ, రుద్రారాం ప్రాంతాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా పనులు వేగవంతం చేయాలని ఫీల్డ్ స్థాయి సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయానికి సాధించాల్సిన అవసరం ఉందని, ఇళ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని ఆయన స్పష్టం చేశారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మైనిక, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మహేష్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టోల్‌ప్లాజాలో ఉచిత నేత్ర వైద్య శిబిరం




**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండల పరిధిలోని ధర్మారం టోల్‌ప్లాజా వద్ద 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసంలో భాగంగా మంగుళూరు హైవేస్ ప్రైవేట్ లిమిటెడ్, లయన్స్‌క్లబ్ ఆఫ్ బోధన్ వారి సహకారంతో మంగళవారం ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 4 వరకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సురక్షితమైన డ్రైవింగ్, భాద్యతాయుతమైన రోడ్డు ప్రవర్తనలో మంచి దృష్టి కీలక పాత్ర పోషిస్తుందని, ప్రమాదాలను నివారించడంలో స్పష్టమైన దృష్టి ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐ టీఎల్ దినేష్‌కుమార్ హన్సారియా, ఆర్ఈ రవిశంకర్, పిట్లం ఎస్సై వెంకట్‌రావుపాటిల్, పెద్దకొడప్‌గల్ ఎస్సై అరుణ్‌కుమార్, మెయింటెనెన్స్ ఐఎంఎస్ మేనేజర్ రాజ్‌కుమార్ సిగారే, మేనేజర్ అక్షయ్‌కుమార్, ఏఎంఎస్ మేనేజర్ ఖాజామొయినొద్దీన్, క్యాంపు ఇంచార్జ్ హన్మంతురావు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతోనే ప్రాణ రక్షణ




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్:**సమాజంలో రక్తదానానికి మించిన దానం మరొకటి లేదని బిజెపి జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ కొత్తపల్లి అన్నారు. మంగళవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణం సర్ సిల్క్ ప్రాంతంలోని న్యూట్రిషన్ ప్లస్ వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో మార్వాడి యువమంచ్, జీవన్ ధార బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన, షుగర్, బిపి పరీక్షల శిబిరం నిర్వహించారు. సుమిత్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరు ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని, అత్యవసర సమయాల్లో రక్తం దొరకక ఇబ్బంది పడే పేద రోగులకు ఇలాంటి శిబిరాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను వీడి ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి మహిళా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు నీతో సర్కార్, అనుసరఫ్, స్వాతి దుల్కర్, రేఖా జాజు, కుష్బూ లోయ, అనిత బంగ్, సంతోష్ ఆశావా, కీర్తి జాజు, లతా మంత్రి, శాంతా సోనీ, హీన, లోయ, విజయకుమార్, విజయ్ యాదవ్ పాల్గొన్నారు.

## దంత సంరక్షణ.. సంపూర్ణ ఆరోగ్యం




**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:**ప్రతినిత్యం దినచర్యలో భాగంగా నోటి శుభ్రత, దంత సంరక్షణ ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని డాక్టర్ శివకృష్ణ అన్నారు. మంగళవారం నస్పూర్ మండలంలోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం నుండి సాయంత్రం వరకు సుమారు 292 మంది విద్యార్థులు ఉచిత దంత వైద్య సేవలను వినియోగించుకున్నారని తెలిపారు. దంత సమస్యలు రాకుండా ప్రతి విద్యార్థి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చికిత్స కన్నా నివారణ ఉత్తమమని, ప్రతిరోజూ ఉదయం, రాత్రి రెండు పూటలా తప్పనిసరిగా బ్రష్ చేసుకోవాలని ఆయన కోరారు. ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు, టూత్ పేస్టులు, మౌత్ వాష్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ డాక్టర్ సునీల్,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.